
# సూర్య


నేటి దినపత్రిక

www.suryaa.com

18 వ వసంతంలోకి



మెదక్



సంగారెడ్డి



సిద్దిపేట

బుధవారం12 మార్చి 2025


## పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన

### : రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

- ఉపాధ్యాయులు అవగాహన కల్పించాలి
- విద్యార్థులపై శ్రద్ధ వహించాలి
- లక్ష్యాన్ని నిర్దేశించుకొని చదువుకోవాలి
- స్పోర్ట్స్ సమ్మర్ క్యాంపులు ఉంటాయి
- ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి
- ఆకు కూరలు మంచిగా తినాలి
- శంకర్ కంటి ఆసుపత్రి సేవలకు అభినందనలు







మిగతా 5లో

## కలెక్టర్ నేతృత్వంలో ఎంఆర్ఎఫ్ యాజమాన్యం ట్రైనీ కార్మికుల మధ్య చర్చలు

### : జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి: జిల్లాలోని సదాశివపేట లోగల ఎంఆర్ఎఫ్ కంపెనీ యాజమాన్యం కంపెనీలో పనిచేస్తుంది ట్రైయిని కార్మికుల మధ్య తలెత్తిన వివాదం జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు జోక్యంతో జరిగిన చర్చల్లో ఒక కొలిక్కి వచ్చాయి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి తన కార్యాలయంలో ఎంఆర్ఎఫ్ ట్రైయిని కార్మికులు, కంపెనీ యజమాన్యంతో నిన్న సోమవారం సాయంత్రం చర్చలు జరిపారు. ట్రైనీ కార్మికుల తమ ఇష్టా పూర్వకంగా కంపెనీలో పనిచేయదలుచుకుంటే వారిని కాంట్రాక్ట్ కార్మికులుగా తీసుకోవడానికి కంపెనీ యాజమాన్యం అంగీకరించింది. సమాన పనికి సమాన వేతనం చట్టం ప్రకారం ప్రకారం తమకు రావాల్సిన బకాయిలు ఇప్పించాలని కలెక్టర్కు విజ్ఞప్తి చేశారు. వారి పనితీరు అర్హతలను బట్టి వారికి వేతనం రూపం 18 వేల నుండి రూ.24 వేల వరకు ఇవ్వడానికి కంపెనీ యజమాన్యం అంగీకరించింది. కాంట్రాక్టు కార్మికులుగా 10 సంవత్సరాలకు పైగా పనిచేసిన ట్రైనీ కార్మికులకు గతంలో యాజమాన్యం ఇచ్చిన హామీ మేరకు గ్రాట్యూటీ చట్టం ప్రకారం గ్రాట్యూటీ డబ్బులు చెల్లించాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి ఆదేశాలు యాజమాన్యం జారి చేశారు. ఈ కార్యక్రమంలో ఉప కార్మిక కమీషనర్ రవీంధర్ రెడ్డి , కార్మిక సంఘం ప్రతినిధులు ,తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి యువజన ఉత్సవాలు





మిగతా 4లో

## అభివృద్ధి పనుల విషయంలో అధికారులు సమన్వయంతో వ్యవహరించాలి





మిగతా 8లో

# శ్రీ. జగద్గురు రేవణ సిద్దేశ్వర జయంతి ఉత్సవాలకు తన కుటుంబ సభ్యులతో బయలుదేరిన రాయికోడ్ మండలం బీఆర్ఎస్ యువనాయకుడు : కర్చల్ దాడువై పవన్ కుమార్



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ : రట్కాల్ జగద్గురు రేవణ సిద్దేశ్వర స్వామి.

కల్బుర్గి జిల్లాలో జయంతి ఉత్సవాలకు తన కుటుంబ సభ్యులతో బయలుదేరిన రాయికోడ్ మండలం బీఆర్ఎస్ యువనాయకుడు. కర్చల్ దాడువై పవన్ కుమార్. తన ఇంటి ఇష్టదైవం అయినా కర్ణాటకలో కొలువుదీరిన, శ్రీ జగద్గురు రేవణ సిద్దేశ్వర స్వామి గారి. ప్రతి సంవత్సరం యేట రెండుసార్లు శ్రావణమాసంలో జాతర ఉత్సవాలు మరియు చివర నేల పాల్గుణ మాసంలో జయంతి ఉత్సవాలు 11-03-2025 నుండి 12-03-2025 నాడు రథోత్సవం ఊరేగింపుతో జరుపుతారు అని బీఆర్ఎస్ యువనాయకుడు దాడువై పవన్ కుమార్ తెలియజేసారు. తెలంగాణ కర్ణాటక మహారాష్ట్ర ప్రాంతాల నుండి వేలాది భక్తులు జయంతి ఉత్సవాలకు విచ్చేయడం జరుగుతుంది అని అన్నారు. కర్ణాటక ప్రాంతంకి బయలుదేరిన వారిలో, బీఆర్ఎస్ యువనాయకుడు. దాడువై పవన్ కుమార్ గారి తల్లి దాడువై తుల్జమ్మ. అలాగే వారి సతీమణి అయినా దాడువై నందిని. పిల్లలు దాడువై గౌతమ్ సిద్దార్థ్. దాడువై సిద్విలసిని. సత్వర్ ప్రవీణ్ ఉన్నారు.

# పొల్యూషన్ కంట్రోల్ బోర్డు కార్యాలయం వద్ద ప్రజా సంఘాల ధర్నా

గుమ్మడిదల మేజర్ న్యూస్ : గుమ్మడిదల మండలం నల్లవల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని ప్యారా నగర్ ఫారెస్ట్ లో ఏర్పాటు చేస్తున్న -డంపింగ్ యార్డ్ ను వెంటనే రద్దు చేయాలంటూ- ప్రజా సంఘాల నాయకులు పోరాటం చేస్తూనే ఉన్నారు. మంగళవారం రామచంద్రపురం పొల్యూషన్ బోర్డు కార్యాలయం వద్ద ప్రజా సంఘాల నాయకులు ధర్నా- నిర్వహించి జెసిఈఈ మరియు ఈ ఈ కి వినతిపత్రం అందజేశారు. తక్షణమే నల్లవల్లి పంచాయతీ పరిధిలో నుండి డంపింగ్ యార్డ్ ను అక్కడి నుంచి తొలగించాలి అంటూ వారు డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు జేఏసీ నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.






# ఘనంగా కొమురవెల్లి లో ధర్మసభ

సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : జిల్లా పరిధిలోని కొమురవెల్లి మల్లికార్జున స్వామి దేవాలయం ఆవరణలో మంగళవారం రోజున ధర్మ సభను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు మహాదేవుని మల్లికార్జున్ మాట్లాడుతూ ధర్మ సభ శ్రీ ఆది జగద్గురు రేణుక ఆచార్య జయంతి సందర్భంగా జరిగిన పాదయాత్రలో భాగంగా ధర్మ సభ సద్గురు మహాదేవ స్వామి ఆధ్వర్యంలో 1200 మందితో సనాతన ధర్మ జాగృతికై మహా పాదయాత్ర ఈ నెల 12 న కొలనుపాక క్షేత్రంలోని ఆది జగద్గురువులు రేణుకాచార్య జయంతిని పురస్కరించుకుని సనాతన హిందూ ధర్మము భారత దేశములోని అనాదిగా చరిత్ర కల్గిన ప్రాచీన ధర్మము, అందరికి గురువులైన ఆది జగద్గురు రేణుకచార్యులు కోలనపాక పుణ్యక్షేత్రంలో అన్ని కులాల చెందిన 18 మఠాలను లను స్థాపించడం జరిగినదని అన్నారు. వీరశైవ ధర్మ సంస్థాపకులైన శ్రీ ఆది జగద్గురు రేణుకాచార్యుల జయంతి పురస్కరించుకొని సోమనాథ స్వయంభూలింగ దర్శనం కోసమై ధర్మప్రియులైన భక్తులు కర్ణాటక, మహారాష్ట్ర మరియు తెలంగాణ ప్రాంతాల నుండి గుడిమెట్ గ్రామము బయలుదేరి పాదయాత్ర (గాంధారి మండలము) కామారెడ్డి, జిల్లా మార్గమధ్యంలో రాష్ట్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయం , కొమురవెల్లి చేరుకున్నందున యాదాద్రి జిల్లా కొలనుపాక పుణ్యక్షేత్రానికి ఈ నెల 12 న చేరుకుంటుందన్నారు. కొమరవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి వారి దేవస్థానం నకు విచ్చేసి స్వామి దర్శనం అనంతరం తిరుపతి తిరుమల కళ్యాణ మండపం లో ఏర్పాటుచేసిన ధర్మసభలో శ్రీ సిద్ధాంత శిఖామణి పారాయణం చేసి సనాతన ధర్మం రక్షించడం హిందువుగా పుట్టిన ప్రతి ఒక్కరి బాధ్యత అని ధర్మాన్ని రక్షించే బాధ్యత ప్రతి ఒక్కరికి ఉ oదని గో సంరక్షణకు అందరూ నడుం బిగించాలని తెలిపారు మాతృదేశమును మరియు తల్లిదండ్రులను దైవంతోను సమానంగా ఆరాధించాలని మనిషికి ధ్యానం తోనే ప్రశాంత కలుగుతుందని తెలిపారు. ప్రతి జీవిలో పరమాత్మని దర్శించుకోవాలని సందేశం ఇచ్చారు. మతమార్పులను ప్రోత్సహించరాదని



హిందూ మతం మారిన వాడు ప్రాణం పోయినా వాడితో సమానమని చెప్పారు. స్వామివారికి వీరశైవ లింగాయత్ సభ్యులు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర అర్చక ఉద్యోగ జేఏసీ చైర్మన్ గంగు ఉపేంద్ర శర్మ, రాష్ట్ర వీరశైవ సమాజము నాయకులు మహాదేవుని శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మండల ఉ పాధ్యక్షులు పడుగన్న నాగయ్య మరియు ఆలయ స్తానాచారి పడిగన్న మల్లయ్య, దేవాలయం ఉద్యోగుల సంఘం అధ్యక్షులు పడుగన్న ఆంజనేయులు, ఆలయ అర్చకులు మహాదేవుని భాస్కర్ ,రవి, మనోహర్ వినయ్ కుమార్, సూర్యకుమార్, రేవన, సిద్దేశ్వర శివప్రసాద్, శివకుమార్ రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రాయితీతో కూడిన ఎల్ఆర్ఎస్‌ను సద్వినియోగం చేసుకోగలరు : మున్సిపల్ కమిషనర్ అశ్రిత్ కుమార్

సిద్దిపేట:మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ రుసుముపై 25% రాయితీ ప్రకటించిందని ఈ రాయితీ ఈనెల 31 వరకు అమలులో ఉంటుందని పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సిద్దిపేట మున్సిపల్ కమిషనర్ అశ్రిత్ కుమార్ తెలిపారు. ఈ మేరకు మంగళవారం పత్రికా ప్రకటన ద్వారా మున్సిపల్ కమిషనర్ వివరాలు తెలిపారు. 2020 సంవత్సరంలో ఎల్ఆర్ఎస్ కోసం దరఖాస్తు చేసుకున్న ప్లాటు యజమానులు ఈనెల 31 లోగా 25% రాయితీ సద్వినియోగం చేసుకొని పూర్తి ఫీజు చెల్లించాలని సూచించారు. అనధికార లే అవుట్లు,ప్లాట్ల క్రమబద్దీకరణ కొరకై ఎల్ఆర్ఎస్ దరఖాస్తుదారుల కోసం పురపాలక సంఘ కార్యాలయంలో హెల్ప్ డెస్క్ సైతం ఏర్పాటు చేశామన్నారు.కావున ఇట్టి 25% రాయితీ అవకాశాన్ని పట్టణ ప్రజలంతా సద్వినియోగం చేసుకొని తమ ప్లాటును క్రమబద్దీకరించుకోవాలని కోరారు. https://lrs.telangana.gov.in/layouts/Citizenlogin.aspx వెబ్ సైట్ ద్వారా ఎల్ఆర్ఎస్ దరఖాస్తుదారుల యొక్క దరఖాస్తు ఆన్లైన్ లో ఏ స్థాయిలో ఉందో తెలుసుకోవచ్చు న్నారు.ఎల్ఆర్ఎస్ దరఖాస్తులపై ఏమైనా సందేహాలుంటే హెల్ప్ లైన్ నంబర్ 9505507248 కి సంప్రదించాలన్నారు.

# ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



కొల్చారం మేజర్ న్యూస్ : మెదక్ జిల్లా కొల్చారం మండలం వెంకటాపూర్ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా విద్యాధికారిగా చరణ్ మండల విద్యాధికారిక ధనుష్ పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా దీక్షిత ఉ పాధ్యాయులుగా వెన్నెల గీతిక భవాని హర్షవర్ధన్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు దివ్య ఉపాధ్యాయులు ఏగొండ గాలరా సమక్షంలో పర్యవేక్షణ జరిపి తదనంతరం బహుమతులను ప్రధానం చేశారు.

# అక్రమ ఇసుక రవాణాకు

## పాల్పడిన వ్యక్తికి జరిమానా



సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : దూల్మిట్ట మండలంలోని బైరాన్ పల్లి గ్రామ వాగు నుండి అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ యజమానికి పదివేల రూపాయల జరిమానా విధించినట్లు తహసిల్దార్ మధుసూదన్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బైరాన్ పల్లి గ్రామ వాగు నుండి ఎలాంటి అనుమతులు లేకుండా బెక్కల్ గ్రామానికి చెందిన తీగుళ్ల నాగరాజు అను వ్యక్తి టీఎస్ 36 ఎన్ 5143 నంబర్ గల ట్రాక్టర్ ద్వారా అక్రమంగా ఇసుక తరలిస్తుండడంతో నమ్మదగిన సమాచారం మేరకు రెవెన్యూ సిబ్బందితో కలిసి వెళ్లి బెక్కల్ పోచమ్మ టెంపుల్ సమీపంలో ట్రాక్టర్ ను పట్టుకోవడం జరిగిందన్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తున్న యజమానికి ₹10,000 జరిమానా విధించినట్లు ఆయన తెలిపారు. ఎవరైనా అక్రమ ఇసుక రవాణాకు పాల్పడితే చట్టరీత్యా చర్యలు తీసుకుని ఉన్నట్లు హెచ్చరించారు.

# కంకోల్ జడ్పిహెచ్ఎస్ లో రూం టు రీడ్




మునిపల్లి మేజర్ న్యూస్ : మండలంలోని కంకోల్ జడ్పిహెచ్ ఎస్ స్కూల్ లో మంగళవారం నాడు రూం టు రీడ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల అధ్యాపక బృందం రూమ్ టు రీడ్ కు సంబంధించి ఓవర్ వ్యూ లిటరసి ప్రోగ్రామ్, ఇన్స్ట్రక్షన్ ప్రోగ్రాం కి సంబంధించి కార్యక్రమాలపై విద్యార్థులకు ఎంఈఓ భీంసింగ్ వివరించారు. అనంతరం ఎంఈఓ మాట్లాడుతూ ఒకటవ తరగతి పిల్లల పైన ఎక్కువ దృష్టి పెట్టాలని దానితో పాటుగా లైబ్రరీ పుస్తకాలను కూడా వాడాలని చెప్పారు. గ్రంథాలయం యొక్క ప్రాముఖ్యత, వాటి నిర్వహణ గురించి చర్చిస్తూ ప్రతిరోజు పిల్లలు టైం టేబుల్ ప్రకారం గ్రంథాలయ పుస్తకాలను సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కోహిర్ ఎంఈఓ జాకీర్ హుసేన్, పాఠశాల క్లాంపెక్స్ హెచ్ఎం తుకారాం , ఆనందం, సత్తర్ ,పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు శైలజ, సురేందర్ , సీఆర్పీ మాణయ్య రూమ్ టు రీడ్ లిటరసీ సభ్యులు తేజస్విని, సంధ్య, విజయ, రవి తదితరులు పాల్గొన్నారు.

## దుబ్బాక పురపాలక బడ్జెట్ 22.22 కోట్లు : పురపాలక కమిషనర్ ఎం శ్రీనివాస్ రెడ్డి



సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : దుబ్బాక పురపాలికలో 2025 - 26 ఆర్థిక సంవత్సరానికి ప్రవేశపెట్టిన బడ్జెట్ను మంగళవారం సిద్దిపేట జిల్లా కలెక్టరేట్లో జిల్లా అదనపు కలెక్టర్ గరిమ అగర్వాల్ సమక్షంలో ప్రవేశపెట్టి ఆమోదించినట్లు పుర కమిషనర్ ఎం.శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2025- 26 ఆర్థిక సంవత్సరానికి గాను సాధారణ నిధులు వివిధ గ్రాంట్లు కలుపుకొని అంచనా ఆదాయము 22.22 కోట్లుగా అంచనా వ్యయం 22.19 కోట్లుగా కేటాయించడం జరిగిందన్నారు. ఆదాయం, వ్యయానికి సంబంధించి మొ-ంత్తంగా మిగులు బడ్జెట్ 2.82 లక్షలుగా ఉందని తెలిపారు. పురపాలిక సాధారణ ఆదాయము 5.85 కోట్లు, సాధారణ వ్యయం 5.82 కోట్లు, పారిశుద్ధ్య నిర్వహణకు 80 లక్షలు పొరుగు సిబ్బంది వేతనాలకు 1.6 కోట్లు, విద్యుత్ చార్జీలకు 62.5 లక్షలు, రుణాల చెల్లింపులకు 40 లక్షలు, వివిధ గ్రాంటుల ద్వారా ఆదాయం 16.17 కోట్లు, ప్రజా సౌకర్యార్థం వార్డుల అభివృద్ధి కొరకు 26 లక్షలు కేటాయించినట్లు తెలిపారు.

# రాయికోడ్ రైతు వేదికలో రైతులకు అవగాహన కార్యక్రమం



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన రాయికోడ్ రైతు వేదికలో మంగళవారం నాడు డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు సత్యనారాయణ గారి ఆధ్వర్యం లో నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా విచ్చేసిన జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శివ ప్రసాద్ మరియు ఏరువాక కేంద్ర శాస్త్రవేత్తలు మరియు ఉద్యాన శాఖ అధికారులు పాల్గొన్నారు మంగళవారం నాడు రాయికోడ్ మండల కేంద్రం లోని రైతు వేదిక కార్యాలయం లో శాస్త్రవేత్త లచే రైతులకు క్రింది అంశాలపై అవగాహన మరియు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది అధిక సాంద్రత పద్ధతిలో ప్రత్తి సాగు విధానం పై క్లుప్తంగా రైతులకు క్రింది సమాచారం ఇవ్వడం జరిగింది సాగు ప్రాముఖ్యత నేలల అనుకూలత విత్తే సమయం పెరుగుదలను నియంత్రించే మందుల వాడకం రసం పీల్చు పురుగుల యాజమాన్యం కాయ తొలుచు పురుగుల యాజమాన్యం మరియు దిగుబడి తదితరాల గురించి క్లుప్తంగా శిక్షణ ఇవ్వడం జరిగింది అదే విధంగా సమీకృత ఉద్యాన అభివృద్ధి మిషన్ ద్వారా ఆయిల్ పాం పంట సాగు యొక్క యాజమాన్య పద్ధతుల గురించి మరియు ఆయిల్ పామ్ సాగుకు అనుకూలమైన నేలలు,విత్తు సమయం మరియు సీడ్లింగ్స్ ఎంపిక నుండి పొల్లినేషన్ వరకు వివిధ దశలను సరళంగా రైతులకు వివరించడం జరిగింది మరియు డ్రిప్ మరియు స్ప్రింక్లర్ సేద్యం యొక్క సబ్సిడీ మరియు నిర్వహణ ను ఉద్యాన శాఖ అధికారులు వివరించారు తదుపరి పలువురు రైతులకున్న సందేహాలను శాస్త్రవేత్తలు నివృత్తి చేయడం జరిగింది ఈయొక్క కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శివ ప్రసాద్ ,రాయికోడ్ సహాయ వ్యవసాయ సంచాలకులు సత్యనారాయణ డి ఏ ఏ టి సి, ( ఏరువాక కేంద్రం) శాశ్రవేత్తలు రాహుల్ విశ్వకర్మ,విజయ్ కుమార్, విజయలక్ష్మి, తబస్సుం ఫాతిమా,రాయికోడ్ డివిజన్ మండల వ్యవసాయ అధికారులు సారిక రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,అంజలి ఉద్యాన అధికారి మౌనిక రెడ్డి ,3 మండలాల వ్యవసాయ విస్తరణ అధికారులు,ఆత్మ సిబ్బంది, ఉద్యాన శాఖ సిబ్బంది మరియు పలువురు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పలు సిసి రోడ్ల నిర్మాణ పనులకు భూమి పూజ : మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి



సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా పాలన కొనసాగుతుందని జిల్లా డిసిసి అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి అన్నారు.కుకునూరు పల్లి మండల కేంద్రంలో బీరప్ప దేవాలయంలో మరియు రామునిపల్లి,గ్రామంలో,ఎన్ఆర్ఈజీఎస్ నిధుల నుండి మంజూరైన 15లక్షల రూపాయలతో సిసి రోడ్డు నిర్మాణ పనులకు మంగళవారం మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారని నర్సారెడ్డి పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు విరుపాక శ్రీనివాస్ రెడ్డి,మాజీ సర్పంచ్ ఐలం శివ,రెడ్డమైన రవీందర్,మాజీ ఎంపీటీసీలు ఇండ్ల కనకయ్య,తూ మహేందర్,తూ శ్రీకాంత్ రెడ్డి,రాగం వెంకటేష్,రవి,కొంతం కరుణాకర్,కోల ఉపేందర్,గౌటి భూపాల్,ఈగ తిరుపతి,కురుమ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## మహిళా దినోత్సవ వేడుకలు



పటాన్ చేరు మేజర్ న్యూస్ : పటాన్ చేరు పట్టణ పరిధిలో మంగళవారం నాడు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహిళా దినోత్సవ వేడుకలు, ముఖ్యఅతిథిలుగా నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, మంజుశ్రీ జైపాల్ రెడ్డి, సింధు ఆదర్శ్ రెడ్డి, మాలోత్ కవిత లు పాల్గొన్నారు. ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.... ఇంటర్నేషనల్ ఉమెన్స్ డే సందర్భంగా మహిళలు అన్ని రంగాల్లో ముందు ఉండాలి అని ఆమె కొనియాడారు.భవిష్యత్తులో మహిళల మధ్య ఐక్యత మహిళలు ఒకదానితో మరొకటి ఒకటిగా చేరుకొని సమాజంలో మార్పు తీసుకురావడానికి కలిసి పని చేయాలని ఆమె సందేశాన్ని ఇవ్వడం జరిగింది. సమాజంలో మహిళలు ఇంకా వివిధ రకాల- అన్యాలకు వివక్షలకు గురవుతుండగా సమాన హక్కుల- కోసం పోరాడే -ఒక ముఖ్యమైన రోజు -ఇది మహిళ దినోత్సవం అని ఆమె తెలిపారు.

## పోచమ్మ దేవాలయంలో సామూహిక కుంకుమార్చనలు



పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్ : పెద్ద శంకరంపేటలోని ప్రియాంక కాలనీలో నూతనంగా నిర్మించిన పోచమ్మ దేవాలయంలో మంగళవారం మహిళలు సామూహిక కుంకుమార్చనలు నిర్వహించారు.. వేద బ్రాహ్మణ పండితుల మంత్రోచ్చారణలతో అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు పూజలు నిర్వహించడంతోపాటు సామూహిక కుంకుమార్చనలు చేశారు.. అధిక సంఖ్యలో మహిళలు భక్తులు గ్రామస్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.. భక్తులందరికీ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో ఆలయ కమిటీ బాధ్యులు.. ప్రియాంక కాలనీవాసులు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రైతులతో విద్యుత్ అధికారుల ముఖాముఖి

### వ్యవసాయ పొలాల వద్దనే విద్యుత్ సరఫరా పై ఆరా



కొండాపూర్ మేజర్ న్యూస్: కొండాపూర్ మండల పరిధిలోని తేర్పోల్ గ్రామంలో విద్యుత్ అధికారులు రైతుల పొలాల వద్దకు వెళ్లి విద్యుత్ సరఫరా పై రైతులతో ముఖాముఖిగా చర్చించి కరెంటు సమస్యలపై ఆరా తీశారు. వ్యవసాయ పంటలకు కరెంటు ఏ సమస్య లేకుండా అందుతుందా అని రైతులను అడిగి తెలుసుకున్నారు. ఎక్కడైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని వెంటనే వాటిని పరిష్కరిస్తామని తెలిపారు. వ్యవసాయ పంటలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా త్రీఫేస్ కరెంటును అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ నందకుమార్. ఎస్ ఇ శ్రీనాథ్. డి ఈ సురేందర్ రెడ్డి. ఏ డి ఈ వీరారెడ్డి. ఏ ఈ సిద్ది రాజ్ పాల్గొన్నారు.

## నల్లవల్లి జెఏసి సభ్యులకు 20 వేల విరాళం



గుమ్మడిదల మేజర్ న్యూస్ : గుమ్మడిదల మండలం నల్లవల్లి గ్రామ సమీపంలోని ప్యారా నగర్ లో డంపింగ్ యార్డ్ ఏర్పాటును వ్యతిరేకిస్తూ- గ్రామస్తులు నిరసనలు నిరాహార దీక్షలు- కొనసాగిస్తూనే ఉన్నారు. నిత్యం పనులు- మానుకొని -నిరాహార దీక్షలో కూర్చుంటున్న -గ్రామాలకు చెందిన ప్రజలకు సరైన న్యాయం జరగకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బీఆర్ఎస్ యువ నాయకుడు పొన్నాల శ్రీనివాస్ రెడ్డి, జేఏసీ సభ్యులకు 20 వేల రూపాయల విరాళాన్ని అందజేశారు. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... నల్లవల్లి పంచాయతీ పరిధిలోని ప్యారా నగర్ లో ఏర్పాటు చేస్తున్న డంపింగ్ యార్డ్ ను- వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి డంపింగ్ యార్డ్ జీవోను రద్దు చేయాలని ఆయన కోరారు. లేనియెడల- మా నిరసన దీక్షలు రాస్తారోకోలు కొనసాగిస్తుంటాం. ఈ కార్యక్రమంలో జేఏసీ అధ్యక్షుడు అమ్మగారి సదానంద రెడ్డి, రామ్ రెడ్డి అక్కిరెడ్డి మహేష్ రెడ్డి జేఏసీ నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బిటి రోడ్డు పనులను పరిశీలించిన ఆర్డబ్ల్యూఎస్ డీఈ వెంకటేశ్వర్లు



పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్ : పెద్ద శంకరంపేటలోని అంబేద్కర్ చౌరస్తా నుండి గాంధీ బొమ్మ చౌరస్తా మీదుగా పాత సినిమా థియేటర్ వరకు నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులను ఆర్డబ్ల్యూఎస్ డీఈ వెంకటేశ్వర్లు మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.. 80 లక్షల రూపాయలతో చేపట్టిన ఈ రహదారి పనులను నాణ్యవంతంగా చేయాలని.. వీలైనంత తొందరగా ఈ పనులను పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్లను సూచించారు... ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు దానంపల్లి నారా గౌడ్ గ్రామస్తులు వెంకటేశం.. తదితరులు పాల్గొన్నారు.

# అసిస్టెంట్ కమిషనర్ కార్యాలయంను ప్రారంభించిన

## : తెలంగాణ రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

- రాష్ట్రంలో శాంతిభద్రతలకు పెద్దపీట
- శాంతి భద్రతలు ఉన్నప్పుడే రాష్ట్ర అభివృద్ధికి తోడ్పాటు నిస్తుంది
- నేరస్తులపై కఠినంగా వ్యవహరించడం
- బాధితులకు అండగా నిలవడం ఫ్రెండ్లీ పోలీసింగ్ అర్థం

సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలో పోలీస్ అధికారులు సిబ్బంది శాంతి భద్రతల విషయంలో అద్భుతంగా పనిచేస్తున్నారని రాష్ట్ర రవాణా , బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కొనియాడారు. మంగళ వారం రోజున జిల్లా పరిధిలోని హుస్నాబాద్ పట్టణంలో అద్భుతంగా ఆధునిక టెక్నాలజీ తో నూతనంగా నిర్మించిన హుస్నాబాద్ అసిస్టెంట్ కమిషనర్ (ఏసీపీ) కార్యాలయాన్ని తెలంగాణ రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ , ఎం రమేష్ ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ తెలంగాణ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్, జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి, పోలీస్ కమిషనర్ బి. అనురాధ కలిసి ప్రారంభించారు.



**ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ...** రాష్ట్రంలో శాంతిభద్రతలకు పెద్దపీట వేయడం జరుగుతుందన్నారు. బాధితులకు సత్వర న్యాయం అందించడానికి పోలీసులు ఎల్లవేళలా ఉండి సేవలు అందించాలని సూచించారు. ప్రజలు ఏ సమస్య ఉన్నా నేరుగా పోలీస్ స్టేషన్ కు వెళ్లి సమస్యలు పరిష్కరించుకోవాలని సూచించారు . ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు నేరస్తులపై కఠినంగా వ్యవహరించాలని,బాధితులకు అండగా నిలవాలని సూచించారు. బాధితులు ఏదైనా సమస్య గురించి పోలీస్ స్టేషన్కు వస్తే హక్కును చేర్చుకుని సామ-రస్యంగా సమస్యలు పరిష్కరించి ప్రజల ఆదరాభిమానాలు పొందాలని సూచించారు. ఏసీపీ కార్యాలయం అద్భుతంగా నిర్మించడం జరిగిందన్నారు. రాబోవు రోజులలో పోలీసులు నూతన టెక్నాలజీ ఉపయోగించి విధులు నిర్వహిస్తూ ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని సూచించారు. శాంతి భద్రతలు సక్రమంగా ఉంటే రాష్ట్ర అభివృద్ధి త్వరగా జరుగుతుందని తెలిపారు .హుస్నాబాద్ ఎసిపి కార్యాలయాన్ని 2714 ఎస్ఎఫ్టి గ్రౌండ్ ఫ్లోర్ ఎసిపి కార్యాలయం, 2714 ఎస్ఎఫ్టి ఫస్ట్ ఫ్లోర్ ఎసిపి రెసిడెన్స్ మొత్తం 2.84 కోట్లతో నిర్మించడం జరిగిందన్నారు. గ్రౌండ్ ఫ్లోర్ లో ఏసీబీ కార్యాలయాన్ని, మొదటి అంతస్తులో ఏసీపీ బస చేయడానికి అన్ని వసతులతో కలిపి రెసిడెంట్స్ నిర్మించడం జరిగిందని తెలిపారు. ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ తెలంగాణ రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ మాట్లాడుతూ నూతనంగా నిర్మించిన ఏసీపీ కార్యాలయాన్ని మంత్రి చే ప్రారంభించుకోవడం జరిగిందని తెలిపారు. ఈ నెల 11 నుండి కార్యాలయం ప్రజలకు సేవలు అందించడం జరుగుతుందన్నారు. ప్రజలు ఏ సమస్యలు ఉన్న నేరుగా పోలీసులను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్, సిద్దిపేట ఏసీపీ మధు, గజ్వేల్ ఏసిపి పురుషోత్తం రెడ్డి, ఎస్బి ఇన్స్పెక్టర్లు కిరణ్, శ్రీధర్, హుస్నాబాద్ సీఐ శ్రీనివాస్, చేర్యాల సీఐ శ్రీను, హుస్నాబాద్ డివిజన్ ఎస్ఐలు, స్థానిక ప్రజా ప్రతినిధులు వివిధ డిపార్ట్మెంట్ అధికారులు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి యువజన ఉత్సవాలు

✦ మన దేశ భవిష్యత్తు ఈ యువత చేతుల్లోనే ఉంది. ✦ ప్రధాని మోదీ మనకు ఇచ్చిన మార్గదర్శకాలను ✦ ప్రతి ఒక్కరూ పాటించాలి .✦ ఐదు సూత్రాలు మన దేశాన్ని ఉన్నత శిఖరాలకు చేరుస్తాయి.
✦ పోటీలో పాల్గొన్న విద్యార్థులకు బహుమతి ప్రధానం.
డీ.వై.ఎస్.ఓ దామోదర్.

మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి....కేంద్ర యువజన వ్యవహారాల మరియు క్రీడా మంత్రిత్వశాఖ,మేరా యువ భారత్ నెహ్రూ యువ కేంద్రం మెదక్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల వారి సమన్వయంతో జిల్లా స్థాయి యువజన ఉత్సవాలను నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డీ.వై.ఎస్.ఓ దామోదర్ హాజరై స్వామి వివేకానంద చిత్ర పటానికి పులమాల వేసి జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. డీ.వై.ఎస్.ఓ దామోదర్ యువతను ఉద్దేశించి మాట్లాడుతూ, మన దేశ భవిష్యత్తు ఈ యువత చేతుల్లోనే ఉంది. ఈరోజు మనం 'అమృత కాలం' గురించి, పంచ ప్రమాణాల గురించి మాట్లాడుకుంటున్నాం. ఈ పంచ ప్రమాణాలు మన దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి చాలా ముఖ్యం. మన ప్రధాని మోదీ మనకు ఇచ్చిన ఈ మార్గదర్శకాలను ప్రతి ఒక్కరూ పాటించాలి అని అన్నారు."మొదటిది, అభివృద్ధి చెందిన భారతదేశం అనే లక్ష్యం. రెండవది, వలసవాద మనస్తత్వాన్ని తొలగించడం. మూడవది, మన మూలాలను గౌరవించడం. నాలుగవది, ఐక్యతను పెంపొందించడం. మరియు ఐదవది, పౌరులలో కర్తవ్య భావాన్ని పెంపొందించడం. ఈ ఐదు సూత్రాలు మన దేశాన్ని ఉన్నత శిఖరాలకు చేరుస్తాయి. ఈ కార్యక్రమంలో పాల్గొంటున్న యువతీ యువకులు ఈ సూత్రాలను తమ జీవితంలో భాగం చేసుకోవాలని నేను కోరుకుంటున్నాను" అని దామోదర్ తెలిపారు."ఈ యువ ఉత్సవం ద్వారా, మన యువత తమ ప్రతిభను ప్రదర్శించడానికి ఒక మంచి వేదిక లభిస్తుంది. శాస్త్ర సాంకేతిక ప్రదర్శనలు, కళా ప్రదర్శనలు, రచనా పోటీలు వంటి అనేక కార్యక్రమాలు ఇక్కడ జరుగుతున్నాయి. ఈ కార్యక్రమాలలో పాల్గొని, మీ ప్రతిభను నిరూపించుకోవాలని, జిల్లా స్తాయి యువజన ఉత్సవంలో గెలిచిన దిగువ ప్రథమ విజేతలు రాష్ట్ర స్తాయి పోటీల్లా పాల్గొనన్నున్నారు అని ఎన్.వై కే జిల్లా యువజన అధికారి ఎం.రంజిత్ రెడ్డి తెలిపారు. సైన్స్ మేళా ప్రదర్శన(బృంద విభాగంలో) రూ.7000/- ప్రథమ స్థానంలో ఎమ్. వైష్ణవి ప్రభుత్వ డిగ్రీ కళాశాల నర్సాపూర్,5000/- ద్వితీయ స్థానంలో అక్షయ్ సిద్దార్థ, బృందం 3000/- తృతీయ స్థానంలో వివేక్ చారీ ఎంజేపిటిబిసిఆరెఎస్ బృందం. సైన్స్ మేళా ప్రదర్శన(వ్యక్తిగతమైన) 3000/- ప్రథమ స్థానంలో
పేరు :ఎస్. గణేష్ జెడ్.పి. హెచ్చ్.ఎస్ 2000/- ద్వితీయ స్థానంలో ఎం దిక్షికా సిద్దార్థ పాఠశాల,1500/- తృతీయ స్థానంలో పి నందిని టిజిటిఆర్డిసి (మహిళ) మెదక్. యువ రచయిత పోటీలో 2500/-ప్రథమ స్థానం సారికా జిడిసి మెదక్ 1500/-ద్వితీయ స్థానం బి.సౌమ్యా టిజిటిఆర్డిసి (డబ్ల్యూ) మెదక్ 1000/-తృతీయ స్థానం
ఎస్కె. మెహక్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, నర్సపూర్
యంగ్ ఆర్టిస్ట్ పోటీలో2500/-ప్రథమ స్థానం
సుస్మిత1500/-ద్వితీయ స్థానం శివానీ1000/-తృతీయ స్థానం పి నందిని. ఫోటోగ్రఫీ పోటీ %డ% వర్క్షాప్ విభాగంలో 2500/-ప్రథమ స్థానం ఎన్. లావన్యా టిజిడబ్ల్యుఆర్డిసి మహిళ కళాశాల రూ. 1500/-ద్వితీయ స్థానం వి.వెంకటేశ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల మెదక్,1000/- తృతీయ స్థానం గోవింద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల,మెదక్. డిక్లేమేషన్ (వకృత్య విభాగం) పోటీలో రూ. 5000/-ప్రథమ స్థానం సారికా ప్రభుత్వ డిగ్రీ కళాశాల మెదారం 2500/-ద్వితీయ స్థానం నివేదిత మెదక్ 1500/-తృతీయ స్థానం షైలాజా టిజిటిఆర్డిసి (డబ్ల్యూ) మెదక్.(బృంద నృత్యం విభాగం) రూ. 7000/-ప్రథమ స్థానం నివేదా బృందం,5000/-ద్వితీయ స్థానం అక్షత బృందం 3000/- తృతీయ స్థానం సంపూర్ణ బృందం గెలుపొందారు.ప్రతిభావంతులైన యువతి, యువకులు రాష్ట్ర స్తాయి యువజన ఉత్సవాల్లో మార్చి నెల చివర్లో పాల్గొంటారు అని జిల్లా యువజన అధికారి యెం.రంజిత్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డీ.ఈ.ఓ రాధాకిషన్ హాజరై పోటీల్లో వివిధ విభాగాల్లో గెలుపొందిన యువతి యువకులకు పిక మరియు ప్రశంస పత్రాలను బహుకరించారు. డీ.ఈ.ఓ రాధాకిషన్ మాట్లాడుతూ,%ొ%ఈ కార్యక్రమంలో శాస్త్ర సాంకేతిక ప్రాజెక్టుల ప్రదర్శన, యువ కళాకారులు, రచయితలు, ఫోటోగ్రాఫర్లు, సాంప్రదాయ కళాకారుల ప్రదర్శనలు ఉంటాయి. ఈ కార్యక్రమాల ద్వారా, మన దేశ సంస్కృతి, వారసత్వం, మరియు శాస్త్ర సాంకేతిక రంగాలలో భారతదేశం సాధించిన విజయాలను అందరికీ తెలియజేయడం జరుగుతుంది. యువత శక్తిని దేశాభివృద్ధికి ఉపయోగించుకోవాలనేదే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం" అని తెలిపారు. యెన్.వై.కే కార్యక్రమ అధికారి కిరణ్ మాట్లాడుతూయువత తమ సృజనాత్మకతను, నైపుణ్యాలను ప్రదర్శించడానికి ఇది ఒక మంచి వేదిక అనీ,ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, మన దేశ భవిష్యత్తును మరింత ఉజ్వలంగా తీర్చిదిద్దడానికి యువత కృషి చేయాలి అని అన్నారు. జిల్లా స్థాయి యువ ఉత్సవంలో జిల్లా యువజన అధికారి ఎం.రంజిత్ రెడ్డి,డీ ఈ ఓ రాధాకిషన్, డీ వై ఎస్ ఓ దామోదర్, డీ.ఎస్.ఓ రాజి రెడ్డి,ప్రోగ్రామ్ ఆఫీసర్ కిరణ్ కుమార్, గణపతి సీనియర్ అధ్యాపకులు ఐక్యూఏసీ డాక్టర్ ఎన్ తిరుమల రెడ్డి, ఎన్ ఎస్ ఎస్ పి.ఓలు మురలి, దీపికా, సురేష్, వెంకటేశ్వర్లు,అధికం రాజు, యువజన సంఘాల అధ్యక్షులు,యువజన సంఘాల ప్రతినిధులు రాజు,మొదలైన వారు 640 పైచిలు యువతి య-ువకులు హాజరయ్యారు.

# ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : విద్యార్థులు స్వయం అనుభవం ద్వారా ఎంతో నైపుణ్యం సాధిస్తారని ఒక్కరోజు ఉపాధ్యాయులుగా మారి మిగతా విద్యార్థులకు పాఠాలు బోధించారు రాయపోల్ మండలం లోని కృష్ణసాగర్ ప్రాథమిక పాఠశాల స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు ఈ సందర్భంగా మండల విద్యాధికారి మాట్లాడుతూ ప్రతిరోజు ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలను వింటూ విద్యార్థులు పాఠ్యాంశాలపై దృష్టి సాధించారు కాగా ఒక రోజు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయ బాధ్యతలను స్వీకరించడంతో విద్యార్థులు ఎంతో సంతోషం వ్యక్తం చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా కె రిశ్విత్ కుమార్ కే వర్షిని హిమాన్య ఒక్కరోజు విధులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు నాగరాజు, అంజిరెడ్డి, సీఆర్పీలు ఎల్లా గౌడ్, స్వామి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# తూప్రాన్‌లో కోర్టుకు ఎంపీడీవో భవనాన్ని పరిశీలించారు : జిల్లా జడ్జి లక్ష్మీ శారద



మెదక్ మేజన్ న్యూస్ ప్రతినిధి: తూప్రాన్ డివిజన్ కేంద్రంలోని తూప్రాన్ కు కోర్టు మంజూరు అయినందున మంగళవారం తూప్రాన్ ఎంపీడీవో కార్యాలయం కోర్టుకు భవనాన్ని పరిశీలించారు, ఈ భవనాన్ని అందరికీ అందుబాటులో ఉండడం కోసం ఎంపీడీవో భవనాన్ని అనువుగా ఉంటుందని పరిశీలించారు, కార్యక్రమంలో తూప్రాన్ సర్కిల్ సిఐ రంగాకృష్ణ, ఎమ్మార్వో విజయలక్ష్మి, ఎంపీడీవో శేషాద్రి ఎస్సై శివానందం, ఆర్ ఐ ప్రేమ్ కుమార్, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

# వట్టిపల్లి పోలీస్ స్టేషన్, పోగొట్టుకున్న టచ్ ఫోన్ అప్పగింత




వట్టిపల్లి , సూర్య మేజర్ న్యూస్ మండలంలోని షాహిద్ నగర్ ,గట్టుపల్లి ,గ్రామ నివాసి సిహెచ్ సుధాకర్ రెడ్డి ,తేదీ 19. 3 .24 నాడు గట్టుపల్లి వట్టిపల్లి మార్గంలో ఫోను పడిపోయినది. అదే రోజు వట్టిపల్లి పోలీస్ స్టేషన్లో రిపోర్టు చేయడం జరిగినది. సి ఈ ఐ ఆర్ ,అప్లికేషన్ ప్రకారం వట్టిపల్లి పోలీసులు ఎంక్వయిరీ చేయగా ,కర్నూలు ప్రాంతంలో ,ఆదినారాయణ ,అనే వ్యక్తి వద్ద ఫోను ఉన్నట్లు తెలిసినది. కర్నూల్ పోలీసుల సహాయంతో ఫోన్ను రికవర్ చేసి,కొరియర్ ద్వారా వట్పల్లి స్టేషన్కు తెప్పించి, బాధితుడు సుధాకర్ రెడ్డి తండ్రి నరసింహారెడ్డి కి అప్పగించినారు .20వేల రూపాయల ఫోన్ అప్పగించినందుకు ,కానిస్టేబుల్ ప్రతాప్ కు ,ధన్యవాదములు తెలిపినారు.

# పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన

## : రాష్ట్ర రవాణా , బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

- ఉపాధ్యాయులు అవగాహన కల్పించాలి
- విద్యార్థులపై శ్రద్ధ వహించాలి
- లక్ష్యాన్ని నిర్దేశించుకొని చదువుకోవాలి
- స్పోర్ట్స్ సమ్మర్ క్యాంపులు ఉంటాయి
- ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి
- ఆకు కూరలు మంచిగా తినాలి
- శంకర్ కంటి ఆసుపత్రి సేవలకు అభినందనలు

సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : హుస్నాబాద్ నియోజకవర్గంలోని కోహెడ, అక్కన్నపేట మండలాలలో మంగళ వారం రోజున రాష్ట్ర రవాణా , బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు.కోహెడ మండలం బస్వాపూర్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇన్ఫినేటివ్ విద్యా ఫౌండేషన్





సహకారంతో కంప్యూటర్ ల్యాబ్ , సైన్స్ ల్యాబ్ , రోబోటిక్ ల్యాబ్ లను రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. స్కూల్ లో డ్రింకింగ్ వాటర్ అదనంగా రెండు తరగతి గదులు స్పోర్ట్స్ మెటీరియల్ అవసరముందని మంత్రి కి విద్యార్థులు విన్నవించారు. గ్రామంలో ప్రైవేట్ స్కూల్ బస్సులు బంద్ చేసి ప్రభుత్వ పాఠశాలలో చదివేలా గ్రామాల్లో తల్లిదండ్రులు చొరవ తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కష్టపడి చదువుకుంటే ఉజ్వల భవిష్యత్ ఉంటుందన్నారు. ప్రభుత్వం ఇస్తున్న అవకాశాలు ఉపయోగించుకోవాలని తెలిపారు.,ప్రైవేట్ స్కూల్ లో ఏమున్నాయో అంతకు





మించి ప్రభుత్వ పాఠశాలల్లో ఏర్పాటు చేస్తామన్నారు.ఉపాధ్యాయులు విద్యార్థులు గ్రామంలో అవగాహన చేయాలన్నారు. ప్రతిభ ను ఉపయోగించుకొని చొరవ తీసుకొని విద్యార్థులపై శ్రద్ధ పెట్టాలన్నారు. సక్సెస్ ఫుల్ స్కూల్ గా ముందుకు పోతుందన్నారు. ప్లే గ్రౌండ్ లో అన్ని గేమ్స్ ఉంటాయని ,సైన్స్ ల్యాబ్ ,కంప్యూటర్ ,రోబోటిక్ ల్యాబ్ ఏర్పాటు చేశామన్నారు. లక్ష్యాన్ని నిర్దేశించుకొని చదవాలన్నారు.
స్పోర్ట్స్ సమ్మర్ క్యాంప్ లు ఉంటాయన్నారు.అక్కన్నపేట మండల కేంద్రమంలో తెలంగాణ ప్రభుత్వం స్కూల్ ఐ స్క్రీనింగ్ ప్రోగ్రాం ,శంకర్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో అందత్వ కార్యక్రమాన్ని ప్రారంభించారు.క్యాంప్ లో 304 మందికి స్క్రీనింగ్ చేయగా 129 మందికి ఆపరేషన్ అవసరం కాగా 72 మంది ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మను చౌదరి,జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి,సింగిల్ విండో చైర్మన్ శివయ్య,హుస్నాబాద్ మార్కెటింగ్ చైర్మన్ తిరుపతి రెడ్డి,జిల్లా ఆరోగ్య శాఖ అధికారి పల్వాన్, జిల్లా విద్యాశాఖాధికారి శ్రీనివాస్ రెడ్డి, డిపివో దేవకీ,ఇన్ఫినేటివ్ విద్యా ఫౌండేషన్ కృష్ణా రెడ్డి, ఆర్డీవో రామ్మూర్తి తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# సాంకేతిక పురోగతి కోసం గీతం హైటెక్

### అవగాహన ఒప్పందంపై సంతకాలు చేసిన రెండు సంస్థల ప్రతినిధులు...






పటాన్ చేరు మేజర్ న్యూస్ : గీతం దిమ్డ్ విశ్వవిద్యాలయం బెంగళూరులోని హైటెక్ -ఏంబేడెడ్ సిస్టంతో అధికారికంగా అవగాహన- ఒప్పందం -కుదుర్చుకుంది.ఇది విద్యా- సహకారం -పరిశోధన సాంకేతిక ఆవిష్కరణలను పెంపొందించడంలో ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది. ఈ ఒప్పందంపై మంగళవారం రెండు సంస్థల కీలక ప్రతినిధులు గీతం ప్రొఫెసర్ డిఎస్ రావు, స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్ ప్రొఫెసర్ విఆర్ శాస్త్రి, హైటెక్ డైరెక్టర్ సేల్స్ అరుణ్ కుమార్, మార్కెటింగ్ చీఫ్ మురుగన్ రంగనాథ్ సంతకాలు చేశారు. అరుణ్ కుమార్ మాట్లాడుతూ... విద్యారంగం పరిశ్రమ మధ్య అంతరాన్ని -తగ్గించడం యొక్క ప్రాముఖ్యతను- నొక్కి చెబుతూ భాగ్యస్వామ్ ద్వారా విద్యలో- స్పష్టత - యొక్క ఆచరణత్మక అనువర్ధానాన్ని పెంచడానికి తాము చేతులు కాలుతున్నట్టు చెప్పారు వర్ధమాన ఇంజనీర్లను ప్రోత్సహించడం వారి వ్యవస్థాపక ప్రయత్నాలలో మద్దతు ఇవ్వడం తమ లక్ష్యంగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాధవి, డి ఎస్ రావు, ప్రొఫెసర్ శాస్త్రి అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్దిదారులకు అందజేసిన డిసిసి ప్రధాన కార్యదర్శి

### పట్లోళ్ల. చంద్రశేఖర్ రెడ్డి



నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం మున్సిపల్ పట్టణంలోని ఎమ్మెల్యే సంజీవరెడ్డి నివాసంలో మంగళవారం ఖేడ్ నియోజకవర్గం లోని సిర్గాపూర్ మండల్ పరిధిలోని ఖజాపూర్ గ్రామనికి చెందిన చింతల్ల మల్లేశం సీఎంఆర్ఎఫ్ 18,500 రూపాయల చెక్కును ఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఆదేశాల మేరకు లబ్ధిదారునికి అందజేసిన వారి సోదరుడు డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట మాజీ సర్పంచ్ బ్రహ్మానాదరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి రాంకిషన్ హన్మన్న తదితరులు పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనాలు ఢీకొని ఇద్దరికి గాయాలు

సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : ఎదురెదురుగా వస్తున్న ద్విచక్ర వాహనాలు ఢీకొని ఇద్దరికీ గాయాలైన సంఘటన మద్దూర్ మండలంలోని లద్నూర్ గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామస్థులు తెలిపిన వివరాలు ప్రకారం మద్దూరు మండల కేంద్రానికి చెందిన మహమ్మద్ ఇంతియాజుద్దీన్ రేబర్తి గ్రామానికి చెందిన వడ్యానం మహేష్ ల ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా వచ్చి ఢీకొన్నట్లు తెలిపారు. ఇంతియాజుద్దీన్ కాలు విరుగగా మహేష్ తలకు తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు 108 వాహన సహాయంతో ఆసుపత్రికి తరలించారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానం పై అవగాహనా సదస్సు

## - ముఖ్య అతిథిగా పాల్గొన్న టీజీఐఐసి చైర్ పర్సన్ నిర్మల జగ్గారెడ్డి




సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : పట్టణ ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో మంగళవారం నాడు నిర్మల జగ్గారెడ్డి తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ చైర్ పర్సన్ తో విద్యార్థులు ముఖాముఖి కార్యక్రమాన్ని కళాశాలలో ప్రిన్సిపాల్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం జనరేషన్ జెడ్ అనగా ఇంటర్నెట్, స్మార్ట్ ఫోన్స్ సోషల్ మీడియా, వంటి సాంకేతిక పరిజ్ఞానం తెలిసి, సామాజిక స్పృహ కలిగిన, తెలివైన యువత తో కూడిన ఈ జనరేషన్ జెడ్ వారు రాష్ట్ర పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ చైర్మన్ ని వివిధ ప్రశ్నలు అనగా బాల్యం నుండి రాజకీయ జీవితం, వారి వైవాహిక జీవితం, మొదలగు ప్రశ్నలు వారిని అడగటం వారు చాలా ఓపికగా విద్యార్థులు అడిగిన అన్ని ప్రశ్నలకు సమాధానము ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బంగ్లా భారతి మాట్లాడుతూ ఇంగ్లీషు తెలుగు సబ్జెక్టుల లో ఇంటర్వ్యూ స్కిల్స్ ఎట్లా పెంపొందించుకోవాలి అనేదానిపై సర్టిఫికెట్ కోర్సు నిర్వహించడం, ఇంటర్వ్యూలో ప్రశ్నలు ఎట్లా అడగాలి అనే స్కిల్ పై వివిధ రకాలుగా తర్పేది ఇవ్వడం జరిగింది. అందులో భాగంగా ఈరోజు చివరగా నిర్మల జగ్గారెడ్డి ని తమ ఇంటర్వ్యూ స్కిల్ ద్వారా అనేక అనేక ప్రశ్నలు వారిని అడగడం జరిగింది. ఈ కార్యక్రమం విజయవంతమైనందుకు సంతోషం వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో సీడీసీ చైర్మన్ గడీల రామ్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ రాములు గౌడ్, సదాశివపేట మార్కెటింగ్ కమిటీ చైర్మన్ కుమార్, వైస్ చైర్మన్ కంది కృష్ణ, కాంగ్రెస్ పట్టణ పఅధ్యక్షులు సత్యనారాయణ, కౌన్సిలర్ గుండు రవి, విశ్వనాథం, సుభాష్, నాగరాజు, కళాశాల సిబ్బంది వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సిద్ధులు, మురళీకృష్ణ, శకుంతల, సర్వయ్య, విద్యార్థిని విద్యర్థులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

# రైతుల శ్రేయస్సే ప్రభుత్వం లక్ష్యం టీపీసీసీ కార్యదర్శి దేవులపల్లి యాదగిరి



మెదక్ మేజన్ న్యూస్ ప్రతినిధి: రైతుల శ్రేయస్సే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందని టీపీసీసీ కార్యదర్శి దేవులపల్లి యాదగిరి పేర్కొన్నారు. గోదావరి జలాలతో మోయ తుమ్మెద(అక్కెనపల్లి పెద్దవాగు)లోని గణపురం చెక్ డ్యాం నిండి అలుగు పారి నంగునూరు, అక్కెనపల్లి చెక్ డ్యాముల్లోకి ప్రవహిస్తున్న సందర్భంగా మంగళవారం గణపురం గ్రామ రైతులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులతో కలిసి గంగమ్మ పూజలు చేశారు. అనంతరం దేవులపల్లి యాదగిరి మాట్లాడుతూ వాగవతలి ఐదు గ్రామాలలో భుగర్భజలాలను పెంచడానికి తుమ్మెద వాగుపై ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అప్పటి ముఖ్యమంత్రి డాక్టర్ వై ఎస్ రాజశేఖర రెడ్డి చెక్ డ్యాముల నిర్మాణానికి నిధులు మంజూరు చేశారని చెప్పారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో నాయకులు మీద సాగునీటి సద్వినియోగంపై శ్రద్ధ చూపలేదని విమర్శించారు. ఫలితంగా కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన కాలువల నిర్మాణం పూర్తి కాలేదని తెలిపారు. అధికారంలో ఉన్నపుడు పట్టించుకోకుండా, అధికారం పోగానే బీ ఆర్ ఎస్ నాయకులు తప్పుడు ఆరోపణలు చేస్తూ ప్రభుత్వంపై విమర్శలు చేయడం సిగ్గుచేటన్నారు. ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తప్పెట శంకర్, జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు బాగు శ్రీకాంత్ యాదవ్, మాజీ సర్పంచులు తిప్పని రమేష్, కర్ణకంటి రవీంద్ర చారి, చేర్యాల బాలయ్య, గాండ్ల రమేష్, అనరాజు నాగరాజు, రాగుల కృష్ణ, రాగుల కనకయ్య, మ్యాకల భాస్కర్, పీఏసీఎస్ డైరెక్టర్ కరెడ్ల వెంకట రెడ్డి, గోనెపల్లి శివ గౌడ్, చల్ల శ్రీనివాస్ రెడ్డి, గణపురం శ్రీనివాస్, గణపురం భాను, రజినీకాంత్, రమేష్, కొడముంజ కరుణ, అల్లూరి మంగవ్వ, రాధిక, ఎల్లవ్వ, బుచ్చవ్వ, మమత, స్రవంతి, పల్లవి, పోచవ్వ పాల్గొన్నారు.

# జ్యోతిష్యం పేరుతో మోసం చేసిన బాబా అరెస్ట్



సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : : జాతకం బాగోలేదని తాను బాగు అయ్యేందుకు పూజలు చేయాలని నమ్మించి జ్యోతిష్యం పేరుతో ఉమ్మడి మద్దూరు మండలంలోని కమలాయపల్లి గ్రామానికి చెందిన ఓ వ్యక్తి నుండి లక్ష రూపాయలు వసూలు చేసి మోసం చేసిన బాబాను మద్దూర్ పోలీసులు అరెస్టు చేశారు. చేర్యాల సిఐ శ్రీను తెలిపిన వివరాల ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గుంటూరు జిల్లాకు చెందిన దక్షిణపు శివయ్య అనే బాబా ఇటీవల కమలాయపల్లి గ్రామానికి చెందిన ధర్మోజి నారాయణ చారి ని జ్యోతిష్యం చెప్తానని లక్ష రూపాయలు కాజేశాడు. జీటీవీలో జ్యోతిష్యం చెప్పబడును అని ఫోన్ నెంబర్ తో వచ్చిన ప్రకటనతో సదరు బాధితుడు తన ఇంటిలో ఇబ్బందులు ఉన్నాయని మనశ్శాంతి దొరకడం లేదని జ్యోతి చెప్పుకుంటే సమస్యలు తీరిపోతాయని బాబాకు ఫోన్ చేశాడు. పూజలు చేస్తే మంచి జరుగుతుందని బాధితుడు నమ్మించి రెండు విడతల్లో లక్ష రూపాయలు కాజేశాడు. మళ్లీ కొన్ని రోజుల తర్వాత మరికొన్ని డబ్బులు కావాలని అడగగా అనుమానం వచ్చి పోలీసులకు బాధితుడు ఫిర్యాదు చేశాడు. దీంతో పోలీసులు సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి నేరస్తుని పట్టుకొని బాబా వద్ద ఉన్న ఫోన్ సీజ్ చేసి లక్ష రూపాయలను బాధితుడికి అందించారు. నిందితుని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు సిఐ శ్రీను తెలిపారు. సీఐ శ్రీను వెంట మద్దూర్ ఎస్సై షేక్ మహబూబ్ పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# మద్యానికి బానిసై వ్యక్తి ఆత్మహత్య



రాయపోల్, మేజర్ న్యూస్: రాయపోల్ గ్రామానికి చెందిన బ్యాగరి శ్రీను(45) గత కొంత కాలంగా మద్యానికి బానిసైనాడు. కొద్దిరోజుల క్రితం కుటుంబ సభ్యులు మందలించి అతనితో మద్యం మాన్పించారు. పోలీసుల కథనం ప్రకారం సోమవారం రోజున గజ్వేల్ లో బంధువుల ఇంట్లో శుభకార్యానికి హాజరై సాయంత్రం ఇంటికి తిరిగి వచ్చిన తర్వాత భార్య చంద్రకళ తో తనకు డబ్బులు ఇవ్వాలని గొడవపడి, ఆమె ఇవ్వనని నిరాకరించడంతో మనస్థాపం చెంది, రాత్రి ఇంట్లోనుండి వెళ్ళిపోయి, ఊరు చివర చెట్టుకి ఉరి వేసుకుని చనిపోయాడు. ఉదయం లేచి చూసేసరికి ఇంట్లో భర్త కనిపించకపోవడంతో చుట్టుపక్కల వెతుకగా ఊరి చివర చెట్టుకి ఉరి వేసుకున్న దృశ్యం చూసారు. మద్యానికి డబ్బులు ఇవ్వని కారణంగా మనస్థాపం చెంది ఆత్మహత్య చేసుకున్నాడు. భార్య చంద్రకళ ఫిర్యాదు మేరకు పోలీసులు కేస్ నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పోస్టుమార్టం నిమిత్తం గజ్వేల్ ఆసుపత్రికి తరలించారు.

# ప్రపంచ రికార్డు సృష్టించిన పంజాల కార్తిక కు సన్మానం

**-పి ఆర్ టి యు టి ఎస్ రాయపోల్ మండల శాఖ తరపున**



సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : రాయపోల్ మండలం బేగంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 8వ తరగతి చదువుతున్న పంజాల కార్తిక అనే అమ్మాయి మార్చ్ 8,2025 న చెన్నై , తమిళనాడు రాష్ట్రంలో జరిగిన ఆవర్తన పట్టికలలోని 118 మూలకాలను 8 సెకండ్ల 85 మిల్లీ సెకండ్స్ లలో చెప్పి ప్రపంచ రికార్డును సృష్టించిన విద్యార్థిని కార్తిక కు మరియు వారి గైడ్ ఉపాధ్యాయులు కొల్మూరి భాస్కర్ రెడ్డి గారికి పి ఆర్ టి యు టి ఎస్ రాయపోల్ మండల శాఖ తరపున మంగళవారం సన్మానించి కార్తీక కు 3000 రూపాయలు ఆర్థిక సహాయం తో పాటు ఒక డిక్షనరీ మరియు డ్రెస్సు అందించారు . మండల విద్యాధికారి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడా రంగాల్లో రాణించలన్నారు. ఇట్టి కార్యక్రమంలో మండల విద్యాధికారి సత్యనారాయణ రెడ్డి, బేగంపేట ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంజిరెడ్డి, రాయపోల్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగరాజ్, వడ్డేపల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధాకర్ , పి ఆర్ టి యు టి ఎస్ మండల నాయకులు ఇంద్రసేనారెడ్డి, కనకా రెడ్డి, తులసీదాస్, నాగరాజు, నర్సింలు, శ్రీనివాస్ రెడ్డి, పాల్గొనడం జరిగింది.

# వధువరులను ఆశీర్వదించిన వంగ రాజేశ్వర్ రెడ్డి



మెదక్ మేజన్ న్యూస్ ప్రతినిధి: నవతెలంగాణ సీనియర్ విలేకరి సొప్పరి రాములు -మంజుల రెండో కుమారుడు హరిచరణ్ -కృష్ణవేణి ల వివాహం ఇటీవలే జరిగిన విషయం తెలిసిందే. సోమవారం రాత్రి ప్రముఖ పారిశ్రామికవేత్త వంగ రాజేశ్వర్ రెడ్డి విలేకరి ఇంటికి వెళ్ళి వధువరులను ఆశీర్వదించారు.ఆయన తో పాటు మాజీ సర్పంచ్ బిక్షపతి నాయక్,అంజి గౌడ్, అనిల్ యాదవ్, ప్రశాంత్, కరుణాకర్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రైమరీ హెల్త్ సెంటర్ లో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు




జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం ప్రైమరీ హెల్త్ సెంటర్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలను ఫ్యామిలీ ప్లానింగ్ అసోసియేషన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి జిల్లా సంక్షేమ శాఖ అధికారులు లలితా కుమారి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉత్తమ సేవలు అందించిన మహిళా ఉద్యోగులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఫ్యామిలీ ప్లానింగ్ అసోసియేషన్ ప్రతినిధులు రాజకుమారి, ప్రశాంత్ వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు, నాగమణి, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పోచమ్మ మహంకాలమ్మకు బోనాలు



మెదక్ మేజన్ న్యూస్ ప్రతినిధి: ముదిరాజుల కుల దైవమైన శ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయ ప్రధమ వార్షికోత్సవం భాగంగా కుకునూరుపల్లి మండల కేంద్రంలో మంగళవారం ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో పోచమ్మ మహంకాళి అమ్మవార్లకు,మహిళలు ఘనంగా బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.ఈకార్యక్రమంలో ముదిరాజ్ సంఘం సభ్యులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పరిశ్రమ సహకారంతో పాఠశాల అభివృద్ధి : మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్



జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం మండల కేంద్రంలో న్యూ ల్యాండ్ పరిశ్రమ సహకారంతో నిర్మిస్తున్న నాలుగు గదుల నిర్మాణానికి మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్ పరిశ్రమ ప్రతినిధులతో కలిసి మంగళవారం శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పాఠశాల నిర్మాణంలో న్యూ ల్యాండ్ పరిశ్రమ ముందుకు వచ్చి 55 లక్షల నిధులతో సహకరించడం అభినందనీయం అన్నారు.గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు మెరుగైన విద్యా వసతులను సమకూర్చేందుకు పరిశ్రమలు సంపూర్ణ సహకారం అందిస్తున్నాయని కొనియాడారు. అభివృద్ధిలో పరిశ్రమల పాత్ర గొప్పదన్నారు ఇప్పటికే న్యూ ల్యాండ్ పరిశ్రమ విద్యార్థుల కోసం బస్సు సౌకర్యాన్ని కల్పించిందన్నారు.ఈ సందర్భంగా సహకరిస్తున్న పరిశ్రమ ప్రతినిధులను ఎంపీపీ ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు నరేష్, మహేష్, కోటేష్ గౌడ్, నరేందర్ గౌడ్, శంకరయ్య పల్నాటి భాస్కర్, పరిశ్రమ ప్రతినిధులు, శారద, రవికుమార్, సిబ్బంది,పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

# నీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించండి : ప్రసాద్ రాజు



నిజాంపేట్ మేజర్ న్యూస్ : బాచుపల్లి భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు ప్రసాద్ రాజు ఆధ్వర్యంలో వాటర్ వర్క్స్ డీజీఎం ని కలిసి నీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని, అలాగే అనైతిక బిల్లులపై మంగళవారం వినతిపత్రం ఇవ్వడం జరిగినది. బాచుపల్లి 21వ డివిజన్ సాయి నగర్ తో పాటు వివిధ కాలనీలలో కొన్ని వాటర్ మీటర్లకు గత 4 సంవత్సరాలుగా బిల్లులు పంపిణీ చేయకుండా ఇప్పటివరకు ఉన్న బకాయిలను ఒకేసారి చెల్లించవలసిందిగా బిల్లులు పంపడం జరిగినదని, నిరుపేదలు నివసించే ఇటువంటి ప్రాంతాలలో ఈ విధంగా ఒకేసారి బిల్లులు ఇచ్చి పేదవాడి నడ్డి విరిచే ప్రయత్నం జరిగిందన్నారు. మరోపక్క గత నాలుగు సంవత్సరాలుగా నిత్యం నీటి సరఫరా లేకపోవడం సాయి నగర్, రాజీవ్ గాంధీ నగర్, ఇందిరమ్మ కాలనీలలో నిరుపేదలు నివసించే ఇలాంటి మరికొన్ని ప్రాంతాలలో గత కొన్ని సంవత్సరాలుగా నీటి కొరతతో ఇబ్బందులు పడుతూనే ఉన్నారని తెలిపారు. తగినంత నీటి సరఫరా లేకపోవడం వలన డబ్బులు చెల్లించి టాంకర్లను తెచ్చుకోవడం జరుగుతుందని, దానికి తోడు ఇప్పుడు ట్యాంకర్ల డబ్బు చెల్లింపుతో పాటు నీటి సరఫరా చేయకుండా గత నాలుగు సంవత్సరాల బిల్లులు ఒకటేసారి కట్టవలసిన పరిస్థితి రావడంతో కాలనీవాసులు ఆందోళనకు గురి అవుతున్నారన్నారు. వెంటనే అధికారులు నిద్రలేచి జరిగిన పొరపాటును గుర్తించి బాచుపల్లిలో గల కాలనీలలో పేదలు ఉండే ఇటువంటి ప్రాంతాలలో నీటి బిల్లులను రద్దుచేసి కాలనీవాసులకు ఊరట కల్పించాలని కోరారు. రాబోవు రోజుల్లో ఇటువంటి పొరపాట్లు జరగకుండా పేదలు ఉండే ప్రాంతాలలో తగినంత నీటిని ఉచితంగా సరఫరా చేసి నీటి ఇబ్బందుల నుంచి శాశ్వత పరిష్కారం చూపించాలని సంబంధిత అధికారులను, ప్రభుత్వాన్ని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు అశోక్ నాయక్, నారాయణమూర్తి, ఉదయ్ కిరణ్, గోపతి సురేష్, కార్తీక్, పావని రెడ్డి, కాలనీవాసులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ వాడకం మానేయాలని మల్కాజిగిరి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన

**సర్దార్ పటేల్ నగర్ లోని కూరగాయల మార్కెట్ లో 500 వస్త్ర సంచుల పంపిణీ**





మల్కాజిగిరి, మేజర్ న్యూస్: సుదర్శన ప్రభాత్ ఉద్యోగి శాఖ, లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ మల్కాజిగిరి ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం సర్దార్ పటేల్ నగర్ లోని కూరగాయల మార్కెట్ లో 500 వస్త్ర సంచు లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లయన్స్ రీజియన్ ఛైర్ పర్సన్ జీడి.బాల చందర్ గౌడ్ మాట్లాడుతూ...పర్యావరణానికి హని కల్గించే ప్లాస్టిక్ కవర్స్ వినియోగాన్ని ప్రతి ఒక్కరూ మానేయాలన్నారు. ప్లాస్టిక్ వాడకం భూమాతకు శాపమని, దీనిని వాడటం మానేసి, భావితరాల వారికి ఆహ్లాదకరమైన వాతావరణం అందించాల్సిన బాధ్యత మనందరిపైఉందన్నారు. ప్లాస్టిక్ కవర్స్ వినియోగం మానేసి క్లాత్ సంచులను వినియోగించాలని బాలచందర్ గౌడ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు పలువురు పాల్గొన్నారు.

# శివ పార్వతి పంచలోహ విగ్రహాలను దొంగిలించిన ఇద్దరు నిందితులను అరెస్టు చేసిన ఎస్.ఆర్.నగర్ పోలీసులు



సిటీబ్యూరో,మేజర్న్యూస్ఃఎస్.ఆర్.నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని శ్రీవినాయక దేవాలయంలో జరిగిన చోరీ కేసును స్థానిక పోలీసులు ఛేధించి,ఇద్దరు నిందితులను అరెస్టుచేసి,వారివద్దనుంచి రెండు శివపార్వతి పంచలోహ విగ్రహాలు,ఓ శ్రీసత్యనారాయణస్వామి విగ్రహాలను స్వాధీనం చేసుకుని,మంగళవారం రిమాండ్కు తరలించినట్లు ఎస్.ఆర్.నగర్ డివిజన్ ఏ.సి.పి. పి. వెంకటరమణ తెలిపారు. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి....బంజారాహిల్స్ ఏన్బిటినగర్కు చెందిన ఆదిదాల స్వర్ణ (29),ఇదే ప్రాంతానికి చెందిన జె. పావనీ (26)లుకల్సి ఎస్.ఆర్.నగర్లోని శ్రీవినాయక దేవాలయంలోనున్న విగ్రహాలను చోరీచేసి,తప్పించుకుని తిరుగుతున్నారు. అయితే,వీరి కుటుంబంలోనివారు తరచుగా అనారోగ్యంకు గురికావడం,మృతి చెందడంవంటి సంఘటనలు చోటుచేసుకోవడంతో, ఏ-1 ఓ బాబాను సంప్రదించగా, ఆ బాబా,పంచ లోహ విగ్రహలతో ప్రత్యేక పూజలు నిర్వహించాలని సూచించారు. అందుకు ఆమెవద్ద తగినంత డబ్బులు లేకపోవడంతో, ఏ-2తోకల్సి ఏదైనా దేవాలయంలోకి చొరబడి,పంచలోహ విగ్రహన్ని దొంగిలించి, ప్రత్యేక పూజలు నిర్వహిస్తే, తమ కష్టాలన్ని తీరిపోతాయని నిర్ణయించుకుని,శ్రీవినాయక దేవాలయంలోకి ప్రవేశించి, పంచలోహ విగ్రహాలను చోరీచేసిన పరారయినట్లు ఏ.సి.పి. తెలిపారు. ఈ చోరికి సంబంధించిన విషయాన్ని ఈనెల 8వ తేదిన రాత్రి ఆలయంలోనున్న శివపార్వతి పంచలోహ విగ్రహాలు ఇతర విగ్రహాలు చోరీకి గురిఅయినట్లు ఆలయ ఏగ్జిక్యూటీవ్ ఆఫీసర్ ఎస్.నరేందర్రెడ్డి, ఆలయ ప్రీస్ట్ పి. నవీన్కుమార్లు ఎస్.ఆర్.నగర్ పోలీస్స్టేషన్లో లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఫిర్యాదును స్వీకరించిన ఎస్.ఆర్.నగర్ పోలీసులు అన్ని వైపుల తమ విచారణను చేపట్టి, ఏట్టకేలకు ఇద్దరు అనుమానితులను అదుపులోకి ప్రశ్నించగా, ఆ ఇద్దరు దేవాలయంనుంచి పంచలోహ విగ్రహాలను చోరీ చేసింది తామేనంటూ పోలీసుల విచారణలో ఒప్పుకోవడంతో,వారిద్దరిని అరెస్టుచేసి,వారివద్దనుంచి రెండు పంచలోహ విగ్రహాలు,శ్రీసత్యనారాయణస్వామి విగ్రహాలను స్వాధీనం చేసుకున్నట్లు ఏ.సి.పి. వెంకటరమణ తెలిపారు. ఈకేసును వెస్ట్ జోన్ డి.సి.పి. ఎస్.ఎం.విజయ్కుమార్ పర్యవేక్షణలో ఏ.సి.పి. పి. వెంకటరమణ ఆధ్వర్యంలో ఎస్.ఆర్.నగర్ ఇన్స్పెక్టర్ టి. శ్రీనాథ్రెడ్డి,డి.ఐ.ఎం. గోపాల్,డి.ఎస్.ఐ. వై.సురజ్,క్రైమ్ సిబ్బంది ఎం.వి. రమణమూర్తి,పి.మురళికృష్ణ,సిహెచ్.వాసులు ఈ కేసును ఛేధించడంలో కీలక పాత్రను పోషించారు.

# నకిలీ వంట నూనెలపై టాస్క్ఫోర్స్ దాడి



సిటీబ్యూరో,మేజర్న్యూస్ఃవైయిట్నర్తో వంటనూనె డబ్బాలమీదనున్న ఏక్స్పైరీ తేదిలను చెరిపివేసి లేటెస్ట్ తేదిలు వేయించి, మార్కెట్లో వంట నూనె డబ్బాలను అమ్ముతున్న ఓ నిందితుడిని సౌత్ ఈస్ట్ టాస్క్ఫోర్స్ పోలీసులు పట్టుకుని,అతనివద్దనుంచి మొత్తం 1014 లీటర్ల ఫ్రెష్ హార్ట్ వంట నూనెల డబ్బాలతోపాటు ఇతర వస్తువులను స్వాధీనం చేసుకున్నట్లు నగర టాస్క్ఫోర్స్ అదనపు డి.సి.పి. అందె శ్రీనివాసరావు తెలిపారు. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.....కాచిగూడకు చెందిన ఆశోక్కుమార్ అగర్వాల్ (51)ఇతను శ్రీగనేష్ బాలాజీ లక్కాదాతార్ ఆయిల్ పేరుతో దుకాణాన్ని నడుపుతున్నాడు. ఇదిలా ఉండగా, ఫ్రెష్ హార్ట్ బ్రాండ్ స్టిక్కర్లను తన కంపెనీ డబ్బాలకు పెట్టించినట్లు,ఏలాంటి ఏక్స్పైరి డేట్ లేకండా స్టిక్కర్లను అతికించి, నకిలీ బ్రాండ్ గడువు ముగిసిన వంట నూనెను మహబూబ్ మాన్షన్లోగల ఓ దుకాణంలో అమ్ముతుండగా,తమకు లభించిన విశ్వాసనీయమైన సమాచారం మేరకు దుకాణంపై దాడి చేసి, రూ.1,90,000ల విలువగల 1014 లీటర్ల నకిలీ బ్రాండ్ వంట నూనె డబ్బాలను స్వాధీనం చేసుకుని, నిందితుడిని అదుపులోకి తీసుకున్నట్లు అదనపు డి.సి.పి. తెలిపారు. ఈ దాడి కేసులో ఇన్స్పెక్టర్ ఎస్.సైదులు,ఎస్.ఐ.లు పి. సాయిరాం,ఎస్.కె.కవిఉద్దీనఎం.మధు,పి.సి.లు పి.ఎన్.శ్రీకాంత్,ఫుడ్ సెఫ్ట్ ఆఫీసర్,మలకపేట్ బల్దియా సర్కిల్-6 అధికార సిబ్బంది పాల్గొన్నారు.

# బీసీలకు అండగా కాంగ్రెస్ :మహేష్ కుమార్ గౌడ్



ముషీరాబాద్ / రవీంద్ర భారతి మేజర్ న్యూస్ :బలహీనవర్గాలకు న్యాయం జరగాలంటే కాంగ్రెస్ వల్లే సాధ్యం అని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.కుల గణన కాంగ్రెస్ సాహసోపేత చర్య అన్నారు.తెలంగాణ లో బీసీ లకు సువర్ణావకాశం కాంగ్రెస్ వల్లే సాధ్యమన్నారు.బీసీలు ఐక్యంగా ఉండాలని కులాలుగా విడిపోవద్దని సూచించారు.ఆరెకటిక మహాసభ రవీంద్ర భారతి లో జరిగింది.కాంగ్రెస్ సంక్షేమ పథకాలు గొప్పవని అని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.ఆరె కటికల ఇబ్బందులు తనకు తెలుసున ని అన్నారు.అరేకటిక ల డిమాండ్లను పరిష్కరిస్తామన్నారు.రాజకీయంగా ఎదిగేందుకు స్థానిక సంస్థల్లో అర్ కటికలు పోటీ చేయాలని కోరారు.అరే కటికలకు తమ సంపూర్ణ సహకారం ఉంటుందని అన్నారు. అరెకటికలు తమ పిల్లలను చదివించాలని అన్నారు.

# ఎన్.ఎస్.యు.ఐ రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైన రాకేశ్ ముదిరాజ్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : ఎన్.ఎస్.యు.ఐ రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైన రాకేశ్ ముదిరాజ్ మంగళవారం టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా నర్సారెడ్డి భూపతిరెడ్డి నూతనంగా ఎన్నికైన సభ్యులకు కృఎతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్.ఎస్.యు.ఐ పటిష్టతకు కృఎషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఓబిసి సెల్ రాష్ట్ర కో ఆర్డినేటర్ భరత్ గౌడ్, యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దొర అరుణ్, వర్ధన్ కుమార్ ఎన్.ఎస్.యు.ఐ నాయకులు పాల్గొన్నారు.

# ముగ్గురు అంతర్రాష్ట్ర గంజాయి రవాణాదారులను అరెస్టు చేసిన సౌత్ ఈస్ట్ టాస్క్ఫోర్స్-హుస్సేనీ ఆలం పోలీసులు



సిటీబ్యూరో,మేజర్న్యూస్ః సౌత్ ఈస్ట్ టాస్క్ఫోర్స్,హుస్సేనీఆలం పోలీసులుకల్సి ముగ్గురు అంతర్రాష్ట్ర గంజాయి నిందితులను అరెస్టు చేసి,వారివద్దనుంచి 30.70 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు టాస్క్ఫోర్స్ అదనపు డి.సి.పి. అందె శ్రీనివాసరావు తెలిపారు. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.....హుస్సేనీఆలం ముర్తీచౌక్కు చెందిన మహ్మద్ యాసీన్ (42),ఓడిశాకు చెందిన గోపాల్ ఖారా (19),ఉత్తమ్ తామెల్ (19)లుకల్సి సునాయాసంగా డబ్బులు సంపాదించుకునేందుకు విశాఖపట్నం అరకునుంచి తక్కువ ధరకు గంజాయిని దిగుమతి చేసుకుని, అధిక ధరకు నగరంలోని తమకు తెలిసిన వారికి అమ్మేవారు. విశ్వాసనీయమైన సమాచారం మేరకు తమ పోలీసులు హుస్సేనీఆలం పోలీస్ స్టేషన్ పరిధిలో మగ్గురు నిందితులు గంజాయిని రవాణా చేసేందుకు ప్రయత్నించగా,వారిని పట్టుకుని,విచారించగా,వారివద్ద ఏకంగా 30.70 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు,దీని విలువ రూ.11,30,000లవరకు ఉంటుందని అదనపు డి.సి.పి. తెలపారు. ఈకేసును ఇన్స్పెక్టర్ ఎస్. సైదులు,హుస్సేనీఆలం ఇన్స్పెక్టర్ ఎస్.సురేందర్,ఎస్.ఐ.లు పి. సాయిరాం,ఎం.మధు,ఎస్.కె.కవిఉద్దీన్,టాస్క్ఫోర్స్,పి.ఎస్. స్టాప్ పాల్గొన్నారు.

# అభివృద్ధి పనుల విషయంలో అధికారులు సమన్వయంతో వ్యవహరించాలి

**● మెదక్ నియోజకవర్గంలో పనులన్నీ వేగవంతం చేసి పూర్తి చేయాలి ● ఏడుపాయలలో ముఖ్యమంత్రి చేపట్టిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలి ● మెదక్లో అధికారులతో సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు**



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి...మెదక్ నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు సంబంధించి అధికారులు, ప్రజాప్రతినిధుల పరస్పర సహకారంతో ప్రణాళికబద్ధంగా సమన్వయంతో ముందుకు వెళ్ళాలని ఈ విషయంలో తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని స్థానిక ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు అన్నారు. మంగళవారం జిల్లా సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు, రోడ్లు భవనాలు, పంచాయతీరాజ్, నీటి పారుదల, మిషన్ భగీరథ, మున్సిపాలిటీ, వైద్య ఆరోగ్య శాఖతో పాటు ఆయా శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రోహిత్ రావు మాట్లాడుతూ... రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రముఖ పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వనదుర్గామాత ఆలయం అభివృద్ధి శంకుస్థాపనల పనులను త్వరితగతిన పూర్తి చేయాలని

ఈ విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యం చేయరాదన్నారు. అలాగే ఏడుపాయల ఆలయం వద్ద శాశ్వతంగా ఉండేలా నిర్మాణాల పనులు చేపట్టాలని దీంతో పాటు పంచాయతీరాజ్, అటవీ శాఖ అధికారులు పరస్పర సహకారంతో ముందుకు సాగాలని ఎమ్మెల్యే రోహిత్ రావు సమీక్ష సమావేశంలో సూచించారు. ఈ విషయంలో ఏమైనా ఇబ్బందులు ఉన్నట్టయితే వెంటనే జిల్లా కలెక్టర్తో పాటు తన దృష్టికి తీసుకువచ్చినట్లయితే సమస్య పరిష్కరించానికి చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. మెదక్ నియోజకవర్గ వ్యాప్తంగా ఇప్పటి వరకు పంచాయతీరాజ్, రోడ్లు భవనాల శాఖల ఆధ్వర్యంలో పెండింగ్ పనులను త్వరితగతిన ప్రారంభించడంతో పాటు వేగవంతం చేసి పూర్తి చేయాలన్నారు. దీంతో పాటు నీటి పారుదల శాఖ ఆధ్వర్యంలోని చెరువుల సుందరీకరణకు అవసరమైన చర్యలు చేపట్టాలని... అందుకు అవసరమైన ప్రతిపాదనలు అందచేయాల్సిందిగా అధికారులను సమీక్ష సమావేశంలో సూచించారు. ప్రస్తుతం వేసవి కాలం దృష్ట్యా నీటి సమస్య తలెత్తకుండా మిషన్ భగీరథ ద్వారా తాగునీరు అందేలా చూడాలని... ఈ విషయంలో ఎలాంటి నీటి ఎద్దడి తలెత్తకుండా ఇప్పటి నుంచే అధికారులు ప్రణాళికలు రూపొందించుకొని క్షేత్రస్థాయిలో పర్యటనలు చేసి ఎక్కడైనా ఇబ్బందులు తలెత్తినట్లయితే వాటి పరిష్కారానికి కృషి చేయాల్సిందిగా తెలిపారు. మెదక్ నియోజకవర్గంలో విద్యుత్తు సమస్య తలెత్తకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని దీనికై ప్రత్యేకంగా సమ్మర్ యాక్షన్ ప్లాన్లో రూపొందించిన చర్యలను తక్షణమే చేపట్టాలని... ఎక్కడ కూడా ఇబ్బందులు రాకుండా... లోఓల్టేజి సమస్యలు తలెత్తకుండా చూడాలని తెలిపారు. విద్యుత్తు విషయంలో ఒక్క నిమిషం కూడా కరెంట్ సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని... అందుకు ఎక్కడెక్కడ అదనపు విద్యుత్తు ట్రాన్స్ఫార్మర్లు అవసరమో ప్రతిపాదనలు తయారు చేసినట్లయితే వెంటనే మంజూరయ్యేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే రోహిత్ రావు సమీక్ష సమావేశంలో వివరించారు. మెదక్, రామాయంపేట, మున్సిపాలిటీలలో అన్ని గ్రామాల్లో వైకుంఠదామాలు ఉండాలని... ఇప్పటికీ లేనట్లయితే వెంటనే పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని అందుకు పనులను వేగవంతం చేయాలని ఈ విషయంలో నిధులకు ఎలాంటి కొరతలేదని తెలిపారు. వేసవి కాలం నేపథ్యంలో వాటర్ ట్యాంకులలో క్లోరినేషన్ చేయాలని... గుర్రపుడెక్కలు తొలగించేలా చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులకు సూచించారు. ప్రస్తుతం ప్లానింగ్ నిధుల కింద విద్యాశాఖకు రూ.2 కోట్లు కేటాయించడం జరుగుతుందని ఈ నిధులతో పాఠశాలల్లో అవసరమైన సదుపాయాలు, మౌళిక వసతులు కల్పించి రానున్న



విద్యా సంవత్సరానికి ఎలాంటి సమస్యలు లేకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని ఈ విషయంలో మరిన్ని నిధులు అవసరమైతే సైతం మంజూరయ్యేలా చూస్తామని ఎమ్మెల్యే సమీక్ష సమావేశంలో తెలిపారు. మెదక్ నియోజకవర్గంలోని మెదక్, రామాయంపేట మున్సిపాలిటీల్లో దోమల నివారణకు ఫాగింగ్ చేయాలని ఈ విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని సూచించారు. అలాగే జిల్లా కేంద్రం మెదక్ పట్టణంలోని మెడికల్ కళాశాలలో అవసరమైన సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నామని... ప్రస్తుతం ఉన్న సదుపాయాలకు తోడుగా మరిన్ని వసతులు కల్పించనున్నట్లు ఎమ్మెల్యే రోహిత్ రావు పేర్కొన్నారు. మెదక్ నియోజకవర్గాన్ని అభివృద్ధిపథంలో రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిపేందుకు తాము కృషి చేస్తున్నామని దీనికి అన్ని శాఖల అధికారులు, సిబ్బంది సహకారం అవసరమని అప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందని ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు వివరించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ... మెదక్ నియోజకవర్గ అభివృద్ధికి అధికారులు సమన్వయంతో ముందుకు సాగాలని అందుకు క్షేత్రస్థాయిలో పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాల్సిందిగా తెలిపారు. ఈ విషయంలో ఎక్కడైనా ఏమైనా ఇబ్బందులు ఉన్నట్లయితే తన దృష్టికి తీసుకురావాలని సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించుకొని అభివృద్ధి పర్చుకోవాలని తెలిపారు. అలాగే ప్రభుత్వం సూచించిన నిబంధనల ప్రకారం పనులు చేపట్టినట్లయితే అభివృద్ధి మరింత సాధ్యమవుతుందని కలెక్టర్ రాహుల్ రాజ్ సమావేశంలో స్పష్టం చేశారు. డీఆర్డీవో శ్రీనివాస్ రావు,, జడ్పీ సీఈవో, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బీ, మిషన్ భగీరథ, వైద్య, ఆరోగ్య శాఖ, మున్సిపల్ అధికారులు, జిల్లా స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# పలు వార్డుల లో పర్యటించిన
## కమిషనర్ పి.మధుసూదన్ రెడ్డి



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపల్ పరిధిలోని పలు వార్డులలో మున్సిపల్ కమిషనర్ పి.మధుసూదన్ రెడ్డి వ ం ం గ ళ వా ర ం పర్యటించారు. ఈ సందర్భంగా పలు వార్డులలో పర్యటించి స్థానికులతో మాట్లాడారు. వార్డులలో నెలకొన్న పలు సమస్యలను స్థానిక ప్రజలు కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. సమస్యల పరిష్కారానికి సంపూర్ణంగా కృషి చేస్తానని కమిషనర్ కాలనీ వాసులకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఏఈ కిష్టయ్య, శనిటరీ ఇన్స్పెక్టర్ వినోద్ కుమార్, మున్సిపల్ సిబ్బంది, కాలనీ మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# వశిష్ట పాఠశాలలో అలరించిన
## క్వెస్ట్ ఇంగ్లీష్ ఫెయిర్




జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని వైయస్సార్ కాలనీలో గల వశిష్ట పాఠశాలలో క్వెస్ట్ ఇంగ్లీష్ ఫెయిర్ కార్యక్రమాన్ని విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు నాటకాలు, భక్తుత్వ కథా వచనం వంటి పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు సంస్కృతిక పోటీల్లో పాల్గొని ఆహుతులను విశేషంగా అలరించారు. ఆంగ్ల గీతాలు, నృత్య ప్రదర్శనలు సృజనాత్మకత ఉట్టిపడేలా ప్రదర్శిస్తూ ప్రతిభను చాటారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు లోకనాథం మాట్లాడుతూ... భాషా ప్రాముఖ్యతను తెలియజేసే విధంగా ఇటువంటి కార్యక్రమాలను పాఠశాలలో నిర్వహించడం జరుగుతుందన్నారు. చివరగా పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ఉపాధ్యాయ బృందం ప్రశంసా పత్రాలతో పాటు పథకాలను అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, స్థానికులు పాల్గొన్నారు.

# తడ్కల్ మండల కేంద్రాన్ని వెంటనే ఏర్పాటు చేయాలి మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి




నారాయణఖేడ్ మేజర్ న్యూస్: నారాయణఖేడ్ నియోజకవర్గంలోని తడ్కల్ మండల కేంద్రాన్ని వెంటనే ఏర్పాటు చేయాలని మంగళవారం నిర్వహించిన మహాధర్నా కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు మహా రెడ్డి భూపాల్ రెడ్డి మరియు గంగారం కాంగ్రెస్ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి మాట్లాడుతూ గతంలో టిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ హయాంలో నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఈ మండలాన్ని నూతన మండలంగా శాంక్షన్ చేయించి జీవో కూడా విడుదల చేశాను అని దురదృష్టవశాత్తు ఎన్నికల కోడ్ వచ్చి ఎలక్షన్ జరగక దీని ప్రక్రియ ఆగిపోయింది అని గుర్తు చేశారు అప్పుడు ఈ మండలం కోసం దొంగ ధర్నాలు చేసిన వారు ఇప్పుడు ఎమ్మెల్యేగా గెలుపొంది ఈ మండలాన్ని ఏర్పాటు చేయకుండా తమాషాలు చేస్తున్నారని ఎలక్షన్ మరియు ఓట్ల కోసం మాత్రమే అప్పుడు దొంగ ధర్నాలు చేసి ప్రజలను తప్పుదోవ పట్టించారు అని తెలిపారు. ప్రజల పైన చిత్తశుద్ధి ఉంటే ఈ ఎమ్మెల్యేకు దమ్ముంటే ఈ మండలాన్ని వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. మరియు ఈ మండల పరిసర ప్రాంతాల్లోని గ్రామాలు నేను చేసిన అభివృద్ధి పనులే ఉన్నాయి కానీ ఇప్పుడు ఆయన గెలిచి సంవత్సరం నడకలుస్తున్న ఇక్కడ ఒక అభివృద్ధి పనులు చేసింది లేదు అని గుర్తు చేశారు. మీకు ఈ ప్రజల మీద చిత్తశుద్ధి ఉంటే ప్రేమ ఉంటే వెంటనే మండల ఏర్పాటుకు కృషి చేయాలని మీకు అనుభవం లేకపోతే నేను కూడా మీకు సలహాలు సూచనలు ఇచ్చి ఇక్కడికైనా వచ్చి మండల ఏర్పాటుకు కృషి చేస్తానని తెలిపారు.

మాజీ ఎమ్మెల్యే గంగారాం మాట్లాడుతూ.. తడ్కల్ మండల కేంద్రం కోసం






ప్రజలు అనేక సంవత్సరాల నుండి ఎదురుచూస్తున్నారు అని ఈ జుటా కాంగ్రెస్ పార్టీ ఈ జూటా నాయకులు అన్ని జూట మాటలు చెప్పి అధికారంలోకి వచ్చారని మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి జీవోను విడుదల చేయించిన ఈ నాయకులు ఈ ప్రభుత్వం ఈ మండలాన్ని ఏర్పాటు చేయడం లేదు అని ఈ మండల ఏర్పాటు కోసం నేను కూడా మీతో పాటు ఉద్యమం చేస్తాను అని ఎక్కడికైనా వెళ్లి కొట్లాడుదామని ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి ఆంజనేయులు సేట్, మాజీ ఎంపీపీ వెంకట్ రెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షులు సంతోష్ రావు పాటిల్, మాజీ సర్పంచులు కృష్ణా ముదిరాజ్, సాయిరాం, శంకర్, సాయిలు, బసవరాజ్ పాటిల్, బలరాం, బసప్ప సంతోష్, ప్రకాష్, మాజీ ఎంపీటీసీలు అంబాజీరావు, సాయిలు, శ్రీకాంత్ రెడ్డి నాయకులు సాయ గౌడ్, మాణిక్ రెడ్డి, సంజీవ్ పాటిల్, దత్తు రావు పాటిల్, అంజయ్య చారి, శ్యామ్ రావు దొర, రాజప్ప, జ్ఞానేశ్వర్ కురుమ, తదితరులు పాల్గొన్నారు.